తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ మంగళవారం 02 - 06 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 6



# ఇందిరమ్మ ఇండ్లతో..
# సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## 8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్ రెడ్డి



**ప్రజావారధి/మోత్కూరు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేర్చిందని మోత్కూరు మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డులో సూరారపు అనసూర్యరఘువేల్ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో సోమవారం ఆమె పాల్గొని కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంతిల్లు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రూ.5 లక్షలు మంజూరు చేస్తుందని, పేదలకు ఇండ్లు కట్టించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. రేషన్‌కార్డులు, ఇళ్లకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం లాంటి పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, వార్డు ఆఫీసర్ గుర్రం సాయిసుప్రియ, అవిశెట్టి రాజు, జువ్వాజి అనిత, బండారు వెంకట్ రెడ్డి, లోడె రాజు, బుర్ర మత్స్యగిరి, మున్సిపల్ సిబ్బంది బుర్ర రాము, ఎడ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





ప్రజావారధి/మోత్కూరు

పేదల అభ్యున్నతి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దత్తప్పగూడెం సర్పంచ్ గుండు యాదగిరి అన్నారు. మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు శీలం శ్రీలతరాణిశిల్వరాజు గృహప్రవేశంలో ఆయన పాల్గొని కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సొంతిండ్లు కట్టించాలన్న లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారు శ్రీలతరాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మా సొంతింటి కల నెరవేర్చిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, గ్రామశాఖ అధ్యక్షుడు తెప్పాల రాయప్ప, వార్డు మెంబర్ భువనగిరి సంతోష్, నారమల్ల రవి, తొంట నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్‌గౌడ్

ప్రజావారధి/మోత్కూరు

కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయని 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని గడి బజారులో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుల మరాటి లావణ్యావెంకన్న గృహప్రవేశంలో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు కొత్త



బట్టలు పెట్టి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, విడదలవారీగా అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వార్డులో సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా పని చేస్తానని, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ నాయకుడు పర్రెపాటి యుగంధర్, వార్డు ఆఫీసర్ సంధ్యారాణి, సిబ్బంది బీసు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
మంగళవారం
జనరల్ న్యూస్
02 - 06 - 2026


# వార్డుల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి




## కౌన్సిలర్లు సుల్తాన్ స్వామి, కొండ శోభసోంమల్లు

**ప్రజావారధి/మోత్కూరు**

వార్డుల పరిశుభ్రతకు ప్రజలంతా సహకరించాలని 3వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, 4వ వార్డు కౌన్సిలర్ కొండ శోభసోంమల్లు కోరారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 3, 4 వార్డుల పరిధిలోని కొండగడప గ్రామంలో సోమవారం మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి బట్టలు, సబ్బులు, నూనెలు, ఇతర శానిటేషన్ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాన్ని వీధుల్లో వేయవద్దని, తడి, పొడి చెత్త వేర్వేరుగా పెట్టుకుని వీధుల్లోకి వచ్చే స్వచ్ఛ వాహనాల్లో వేయాలని కోరారు. మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించి స్వచ్ఛ వార్డులుగా తీర్చిదిద్దే లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతిండ్లు కట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మోత్కూరు మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య

**ప్రజావారధి/మోత్కూరు**

అర్హులైన పేదలందరికీ సొంతిండ్లు కట్టించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్నసోమనర్సయ్య అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో సోమవారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు సొంతిల్లు కట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తుందన్నారు. విడతలవారీగా పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నాయకత్వంలో నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని చెప్పారు. సామూహిక గృహప్రవేశంలో భాగంగా వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొనా&్నరు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
02 - 06 - 2026

# పాటిమట్లలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



ప్రజావారధి/మోత్కూరు

మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు బట్టు లక్ష్మీ ఇంటి గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండ రమ విజయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారురాలితో గృహప్రవేశం చేయించి వారికి నూతన బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమవిజయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకంతో పేదల సొంతింటి కల నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండెబోయిన సత్తయ్య, వార్డు సభ్యులు మెతుకు సత్తమ్మ, కురుమేటి పాండమ్మ, కురుమేటి యాదయ్య, కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి రాచకొండ బాలరాజు, చిరుమర్తి యాదయ్య, గుండ రాములు, మోతె విజయ రెడ్డి, బండ భిక్షంరెడ్డి, రచ్చ విట్టల్ రెడ్డి, బట్టు మొగులయ్య, దొండ యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు డిస్కం ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

## సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు

ప్రజావారధి/మోత్కూరు



రాష్ట్రంలో నూతనంగా విద్యుత్ మూడో డిస్కంగా ఏర్పాటు చేయనున్న రైతు డిస్కంను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసే మూడో డిస్కంతో విద్యుత్ వినియోగదారులపై అదనపు భారం పడే ప్రమాదం ఉందన్నారు. మూడో డిస్కంకు ఆదాయవనరులు లేకపోయినా భారీ అప్పులు, సబ్సిడీ భారం అధికంగా కేటాంచారని, విద్యుత్ రంగంలో పెరుగుతున్న ఖర్చులు, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విద్యుత్ చట్ట సవరణతో వినియోగదారులపై మరింత భారం పడే అవకాశం ఉందని అందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సవరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. గతంలో ప్రపంచ బ్యాంకు ఆదేశాలను ఉమ్మడి రాష్ట్రంలో అమలు చేసెందుకు ప్రయత్నం చేసినప్పుడు ప్రజల్లో తీవ్ర ప్రతిఘటన వచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా బడా కార్పొరేట్లకు విద్యుత్ రంగాన్ని అప్ప చెప్పే ప్రయత్నం చేస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మూడో డిస్కంను రద్దు చేసి విద్యుత్ సరఫరా బాధ్యతలను ప్రస్తుత వ్యవస్థ ద్వారానే కొనసాగించాలని, క్రాప్ సబ్సిడీ కొనసాగించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
02 - 06 - 2026

# ఇందిరమ్మ ఇండ్లతో..
# పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

## దాచారం సర్పంచ్ కర్నె జ్యోతివీరేశం



ప్రజావారధి/మోత్కూరు

ఎన్నో ఏళ్లుగా సొంతిల్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతింటి కల నెరవేర్చి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందని దాచారం సర్పంచ్ కర్నె జ్యోతివీరేశం అన్నారు. మోత్కూరు మండలం దాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు శ్రీరాముల అనూషనవీన్ ఇంటి గృహ ప్రవేశంలో సోమవారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు పెట్టి వారికి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టి ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తుందని, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏండ్లుగా ఎదురు చూస్తున్న సొంతింటి కల నెరవేరడంతో పేదల కళ్లలో ఆనందం కనిపిస్తుందన్నారు. విడదలవారీగా గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని, గ్రామాభివృద్ధికి అహర్నిశలు పాటుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక

02 - 06 - 2026

# ఘనంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

## రాజగోపాల్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెప్పిన మోత్కూరు నాయకులు

ప్రజావారధి/మోత్కూరు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం మోత్కూరు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి శాలువలు కప్పి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. నోట్ బుక్స్, స్కూల్ మెటీరియల్ అందజేశారు. రక్తదాన శిబిరంలో యూత్ కాంగ్రెస్ మోత్కూరు మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, నాయకులు బొల్లేపల్లి శ్రవణ్, కాశమేని రవికుమార్, మహమ్మద్ షాకిర్, బీసు రాహుల్ రక్తదానం చేశారు.

మోత్కూరులోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం 500 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షుడు



పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్, మెంట రమణనగేష్, కుర్మిళ్ల ప్రమీలరాములు, మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమీర్, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, ఉప సర్పంచ్ బండ లింగయ్య, మందుల సురేష్, బద్దం నాగార్జునరెడ్డి, జినుకల కనకయ్య, బయ్యని రాజు తదితరులు పాల్గొన్నారు.




